అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 23 డిసెంబర్ 2023 పేజీలు : 04

అంగన్‌వాడిలు సమ్మె చేస్తుంటే.. మంత్రి ఉషశ్రీ ఎక్కడ

- మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత , నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు గత 11 రోజులుగా సమ్మె చేస్తుంటే రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఎక్కడున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ప్రశ్నించారు. అంగన్‌వాడీలు తమ న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తుంటే.. కనీసం పరామర్శించిన పాపాన పోలేదన్నారు. కలెక్టరేట్ వద్ద 11వ రోజు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల శిభిరం వద్దకు వచ్చి సునీత మద్దతు తెలిపారు. సునీత దృష్టికి అంగన్‌వాడీలు తమ డిమాండ్లను తీసుకొచ్చారు. వీటన్నింటిపై గతంలో సీఎం జగన్ హామీ ఇచ్చారని యూనియన్ నాయకులన్నారు. వీటికి గురించి అడుగుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఏం చెప్పారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పిన జగన్ ఇప్పటి వరకు నాలుగున్నరేళ్లలో పెంచింది కేవలం 1000 మాత్రమే అన్నారు. అదే టిడిపి హయాంలో 4వేల 2వందలు ఉన్న వేతనాన్ని ఒక్కసారిగా 10వేల 5వందలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆయాల వేతనాన్ని కూడా రెట్టింపు చేశామన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలను మోసం చేసినట్టే అంగన్‌వాడీలను కూడా మోసం చేశారన్నారు. 11 రోజులైనా వీరి సమ్మె గురించి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మీ డిమాండ్లను ఇప్పటికే చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలతోపాటు ఉద్యోగులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, అన్ని విధ్యాలుగా కాంట్రాక్ట్ ఔటోసోర్సింగ్ పార్ట్ టైం ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి ఒక్క సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపకపోవడం వల్లే వీరు సమ్మె చేస్తున్నారన్నారు. మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేస్తామని ఇచ్చిన జీవోలు ఎందుకు అమలు చేయలేదన్నారు. ఇలాగే ఉంటే ఈ ప్రభుత్వానికి ఉద్యోగులు, అంగన్‌వాడీలు కూడా బుద్ధిచెబుతారన్నారు.

పెద్దిరెడ్డి ఎత్తులకు బాలయ్య అలర్ట్..!

❖ ఆకస్మికంగా చిలమత్తూరు, లేపాక్షిలో సమీక్షలు ❖ మంత్రి అబ్జర్వర్లు ఆరుగురు రాక

హిందూపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కంచుకోటలు అయిన కుప్పం, హిందూపురం స్థానాలపై వైసిపి భారీ ఎత్తున ఫోకస్ పెట్టడం రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠను రేపుతోంది. వైసిపి రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హిందూపురం పార్టీ గెలుపే లక్ష్యంగా వేస్తున్న ఎత్తుల్లో భాగంగా వారం రోజుల పాటు ఇక్కడే మకాం వేయనున్నారు. ఈ సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బాలకృష్ణ అప్రమత్తమయ్యారు. అటు పార్టీ క్యాడర్‌కు, ఇటు మీడియాకు ముందస్తు సమాచారం లేకుండానే హుటాహుటిన హిందూపురం నియోజకవర్గానికి చేరుకుని సొంత పార్టీ నాయకులు చేజారి పోకుండా కాపాడుకోవడం, పార్టీ బలోపేతం చేయడంపై స్వయంగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే చిలమత్తూరు మండలంలోని ఒక ప్రైవేటు హోటల్‌లో బస చేసిన బాలయ్య శుక్రవారం పార్టీ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం వరకు పంచాయతీల వారిగా సమీక్షలు నిర్వహించారు. పూర్తిగా అంతర్గత సమావేశం కావడంతో మీడియాను అనుమతించలేదు. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, క్యాడర్ అంతా ఐక్యంగా వుండాలని దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. వైసిపిలో ట్రబుల్ షూటర్‌గా పేరొందిన మంత్రి పెద్దిరెడ్డి హిందూపురంలో పార్టీ ఇన్‌చార్జ్‌గా తనకు సన్నిహితులైన గుడ్డంపల్లి వేణురెడ్డి సతీమణి కురుబ దీపికను నియమించి రానున్న ఎన్ని కల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా ప్రత్యర్థి పార్టీలో కొట్లాటల కారణంగా సునాయాసంగా గెలుపొందుతున్న టిడిపికి ఈ సారి ఎన్నికలు అంత ఈజీ కాదన్న వాస్తవం ఇప్పుడిప్పుడే వంట పడుతోంది.

రెండుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ ప్రజలకు, పార్టీ క్యాడర్‌కు అందుబాటులో వుండడం లేదని ఈ అంశాలు ప్రధానంగా జనంలోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని వైసిపి భావిస్తోంది. శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి తరుపున చిత్తూరు జిల్లా నుండి ఆరుగురు నాయకుల ప్రత్యేక బృందం రంగంలోకి దిగి చిలమత్తూరులో పర్యటించింది. టిడిపిలో అసంతృప్తిగా వున్న నాయకులు, కార్యకర్తలు పక్క చూపులు చూడకుండా పార్టీలో కొనసాగేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాలపై బాలయ్య

సమాలోచనలు జరుగుతున్నట్లు సమాచారం. కాగా శనివారం లేపాక్షి మండల సమావేశం నిర్వహించిన అనంతరం ఆదివారం ఎమ్మెల్యే తిరిగి వెళ్లిపోతారని తెలిసి ంది. మరలా జనవరి మొదటి వారంలో హిందూపురం టౌన్, రూరల్ కమిటీల సమావేశం నిర్వహించనున్నారు. హిందూపురంలో నాలుగు దశాబ్దాల ఓటమెరుగని టిడిపి రికార్డును కొనసాగించి, తాను హ్యాట్రిక్ గెలుపును సాధించాలని భావిస్తున్న బాలయ్య ప్రత్యర్థి పార్టీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు.

మహిళల సంక్షేమానికి జగనన్న పెద్ద పీట వేస్తున్నారు

- చంద్రబాబు,పవన్‌కళ్యాణ్ దిగజారి విమర్శలు చేస్తున్నారు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ధ్వజం

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

అనంతపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో మహిళలకు జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వ పరంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుక్కరాయసముద్రం మండలం నీలాంపల్లి గ్రామంలో శుక్రవారం మన మహిళలతో మన ఎమ్మెల్యే కార్యక్రమానికి ఆమె శ్రీకారం చుట్టారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో నాగలింగేశ్వర స్వామిని ఎమ్మెల్యే తదితర నాయకులు దర్శించుకుని నేరుగా మహిళలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్దిని వారికి వివరించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల పనితీరును ప్రత్యక్షంగా వారిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంక్షేమమే అభివృద్ధిగా పని చేస్తున్నారన్నారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓర్చుకోవడం లేదని విమర్శించారు. పేదలకుమంచి జరుగుతుంటే సంతోషజంచడం మానేసి పథకాలను విమర్శించడం హేయమైన చర్య అన్నారు.

వైసీపీలో చేరిన టిడిపి నేతలు : బుక్కరాసముద్రంమండలం నీలాంపల్లి గ్రామంలో టిడిపి నుంచి వైసీపీలోకి 15 కుటుంబాలు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సమక్షంలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి వైఎస్ఆర్‌సిపి పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు.

జనరంజకంగా జగన్ పరిపాలన - ఎమ్మెల్యే

అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి , మహిళ ఆవేదన వింటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిమర్రి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జనరంజకంగా పరిపాలన సాగిస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి అన్నారు. గడపగడపకు వైకాపాప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే తాడిమర్రిమండలంలోని నార్సింపల్లి, నిడిగల్లు, శివంపల్లి, ఆత్మకూరు గ్రామాల్లో ఆయనపర్యట నజరిగింది. ఈసందర్భంగా నార్సింపల్లిలో 3.74 కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఇందులో వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, సిమెంట్ రోడ్లు, తాగునీటి పథకాలు ఆయన ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం ఇచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం ప్రజలకు కావాల్సిన కనీస సదుపాయాలన్నింటినీ కల్పిస్తోందని రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి మద్దతు పలకాలని మరోసారి తాను ఎమ్మెల్యేగా జగన్ ముఖ్యమంత్రి గా చేయాలని ఇందుకు ప్రజల ఆశీర్వాదం తమకు అందివ్వాలని కోరారు. అనంతరం నిడిగల్లు, శివంపల్లి, ఆత్మకూరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లిప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కావాల్సిన అభివృద్ధి పనుల గురించి గ్రామ పెద్దలతోనూ వైకాపా నాయకులతోను చర్చించి ప్రజలకు కావాల్సిన అవసరాలను తీర్చాలని ఇందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు తమకు పెన్షన్ రావాలని గృహవసతి కల్పించాలని, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, మండలాధ్యక్షులు పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు దాడితోట చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు సాయినాథ్‌రెడ్డి, ఎల్ఐసి మాధవరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తాడిమర్రి ఎస్సై నాగస్వామి పోలీసులతో బంధోవస్తు నిర్వహించారు.

రాగమయూరిలో టిడిపి నాయకుల సమీక్ష సమావేశం

టిడిపి నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే బాలకృష్ణ

చిలమత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని 44వ జాతీయ రహదారి సమీపాన వున్న ప్రీతి డెవలపర్స్ అండ్ రాగమయూరి లేఅవుట్‌లో మండల టిడిపి నాయకులతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ పంచాయతీల వారిగా నాయకులు, కార్యకర్తలతోటి విడివిడిగా పార్టీ పరిస్థితి కార్యకర్తల సాధక బాధలపై ఆరా తీశారు. అనంతరం పార్టీ శ్రేణులు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విభేదాలు లేకుండా ఐక్యతతో పార్టీ విజయానికి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల వారిగా ముఖ్య నాయకులతో పాటు పురం నాయకులు అంబికా లక్ష్మినారాయణ, మండలంలోని కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సతీమణి వై.ఉమాదేవమ్మకు ఘన నివాళులు

- స్వగ్రామం కొనకొండ్లలో ఘనంగా వైకుంఠ సమారాధన
- హాజరైన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు

వై.ఉమాదేవమ్మ చిత్రపటంవద్ద నివాళురల్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, యువనేత వై.భీమరెడ్డి తదితరులు

కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల దృశ్యాలు

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవమ్మకు కుటుంబ సభ్యులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. నియోజవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని స్వగృహంలో శుక్రవారం వై.ఉమాదేవమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, తనయుడు వైసీపీ యువనేత వై.భీమరెడ్డి వై.ఉమాదేవమ్మ చిప్రతటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ వై.ఉమాదేవమ్మ ఎన్నో సేవా కార్యాక్రమాలు చేపట్టి పార్టీ కార్యకర్తలకు అండగా ఉండటమే కాకుండా ఎవరు కష్టాల్లో వున్నా వెంటనే స్పందించి ఎారికి చేయూత నందించే వారని అంతటి మహోన్నత వ్యక్తిత్వం కల్గిన ఆమె ఆకస్మికంగా మరణించడం తమను ఎంతగానో కలిచివేసిందని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, కర్నూల్ జిల్లాల ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో మన ఎమ్మెల్యే కార్యక్రమం ప్రారంభం

మహిళలతో నేరుగా ముఖాముఖి

మహిళలతో మాట్లడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం డిశంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళలకు జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వపరంగా శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని నీలాంపల్లి గ్రామంలో మహిళలతో మన ఎమ్మెల్యే కార్యక్రమానికి ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి సంక్షేమమే అభివృద్ధిగా పనిచేస్తున్నారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్షపార్టీ టిడిపి అదినేత చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓర్చుకోలేకుండా ఉన్నారని విమర్శించారు. పేదలకు మంచి జరుగుతుంటే సంతోషించడం మానేసి పథకాలను విమర్శించడం హేయమమైన చర్య అన్నారు. అనంతరం మహిళలతో మన ఎమ్మెల్యే అనే కార్యక్రమం ద్వారా నేరుగా మహిళల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. అనంతరం మహిళలు మాట్లడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు అన్నీ అందుతున్నాయని గత టిడిపి ప్రభుత్వంలో మాకు ఎలాంటి పథకాలు అందలేదన్నారు. జగనన్న వాలంటీర్ల వ్యవస్థను గ్రామంలో సచివాలయ వ్యవస్థని, రైతుభరోసా కేంద్రాలను, వైయస్సార్ విలేజ్ క్లినిక్‌లను, ఏర్పాటుచేసి నేరుగా సంక్షేమ పథకాలను ఇంటింటికి దగ్గరికే చేరుస్తున్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి ని చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రచ్చకెక్కిన వైసిపి విభేదాలు....

బహిరంగంగా కొట్టుకున్న కాపు కుటుంబ సభ్యులు....

రాయదుర్గం, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

రాయదుర్గంలో వైసీపీ విభేదాలు రోడ్డెకాయి. కాపు రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు బోర్‌వెల్ నాగిరెడ్డిపై ఎమ్మెల్యే సతీమణి కాపు భారతి స్వయాన అక్క మంజుళ కాపు రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు బోర్‌వెల్ నాగిరెడ్డిపై చెప్పులతో ధాడి చేయడం నియోజక వర్గ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. శుక్రవారం ఉదయం ఏడు నుండి ఎనిమిది గంటల కాలంలో కణేకల్లు రోడ్డులోని ఓ హోటల్ వద్ద ఉన్న బోర్‌వెల్ నాగిరెడ్డిపై ఒక్కసారిగా ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి సోదరుడి భార్య మంజుళ చెప్పులతో ధాడి చేసింది. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి వరుసకు సోదరుడైయే అంటే భార్య అక్క మొగుడు హంపారెడ్డిపై వాట్సప్ గ్రూపుల్లో బోర్‌వెల్ నాగిరెడ్డి వ్యక్తిగత దూషణలు చేశాడని, ఎమ్మెల్యే టికెట్ పై కాపు రామచంద్రారెడ్డికి కాదని మెట్టు గోవిందరెడ్డికి సపోర్టు చేస్తున్నాడంటూ హంపారెడ్డిపై నాగిరెడ్డి వ్యక్తిగత దూషణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినందుకు ఈ ధాడులు జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనపై ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే కుటుంబం కళహాలు రచ్చకెక్కాయని పట్టణంలో చర్చ జరుగుతోంది. హంపారెడ్డి భార్య మంజుళ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ మేము ఒకే పార్టీలో ఉన్నాకూడా మా పై అనాగరికంగా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న నాగిరెడ్డిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలని ఆమె పోలీసులను కోరారు. ఈ విషయమై పోలీసులు చర్యలు ఎలా ఉంటాయో వేచిచూడాల్సి ఉందని ప్రజలు అంటున్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

- బాల్య వివాహాలు అరికడదాం.. ఆడబిడ్డలని కాపాడుదాం..

శెట్టూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణదుర్గం రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు

మండలంలోని బచ్చేపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌డిటి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అనే కార్యక్రమం ఆర్‌డిటి సెక్టార్ టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి(బాల్య వివాహాలు, లైంగిక వేదింపులు మంచి, చెడు స్పర్శల) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్‌డిటి కళ్యాణదుర్గం రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు, కంబదూరు ప్రాజెక్టు మహిళా శిశు అభివృద్ధి అధికారిని వనజ అక్కమ్మ, మండల విద్యాధికారిని వానిదేవి, ఆర్‌డిటి కళ్యాణదుర్గం రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ.. సమాజం లో బాలల పట్ల వివక్షత తీవ్ర రూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేదింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను, వారికున్న హక్కులను (జీవించే హక్కు రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హకు 2) కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని వానిదేవి, ఆర్‌డిటి శెట్టూరు ఏరియా టీం లీడర్ బాషా, ఆర్‌డిటి సిఒ ఓబులేసు, పంచాయితీ సెక్రెటరీ మల్లికార్జున, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆంథోని రాజు, ఉపాధ్యాయులు, శంకరయ్య, సురేష్‌కుమార్, బాబు సుభాహన్, గంగిరెడ్డి, నిర్మల, చిన్నారులు పాల్గొన్నారు.

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థుల నైపుణ్యత ప్రదర్శన

శెట్టూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మండలంలో జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కళ్యాణదుర్గం పట్టణంలోని విజ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థుల విద్యార్థుల సహకారంతో విద్యార్థుల సృజనాత్మక విషయాలను తెలియజేసే క్రమంలో నేడు పాఠశాలలు ప్రతి ఒక్క విద్యాత వారికి తొందరగా అర్థమయ్యే విధంగా, వారు ఇతరులకు తెలియజేసే విధంగా ఈ రోజు పాఠశాలలో ప్రతి విద్యార్థి వారికక తెలిసిన ప్రతి విషయాన్ని వివరించడం జరిగింది. విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శించే విధంగా ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల యొక్క ప్రదర్శన వివరాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ పిల్లతోపాటు తాము కూడా పాల్గొనందుకు చాలా గర్శంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మంజుళ, ఉపాధ్యాయులు లక్ష్మి పూజిత, అక్కమ్మ ప్రమీళ సుష్మ స్వాతి, లత, మమత అరుణ రోహిణి, సరోజ, నాగలక్ష్మి, దుర్గ, మమత, విద్యార్థినుల తల్లిదండ్రులు, పట్టణవాసులు పాల్గొనడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం..

కుందుర్పి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి ఏపి రాష్ట్రస్థాయి దాకా కాంగ్రెస్ పార్టీకి బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని డిసిసి, కార్యదర్శి జి.తిప్పేస్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, కన్వీనర్ వైహెచ్ రామాంజినేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రమైన కుందుర్పిలో స్థానిక డిసిసి కార్యదర్శి తిప్పేస్వామి స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు నిర్వహించిన సమావేశంలో 13 గ్రామ పంచాయితీల నుంచి కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపటి నుంచి శెట్టూరు మండల కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి భవిష్యత్తులో చేయబోవు సంక్షేమ పథకాల పైన ప్రచార కార్యక్రమం చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని కుందుర్పి, శెట్టూరు, కంబదూరు బ్రహ్మసముద్రం కళ్యాణదుర్గం పట్టణంలో ప్రచార కార్యక్రమం నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కన్వీనర్ కె.మంజునాథ్, తూమకుంట పంచాయితీ కృష్ణాపురం, ఆంజినేయులు, కరిదాసనపల్లి, మహేష్, ఆపిలేపల్లి వడ్డె రామాంజినేయులు, అల్లాపురం తిమ్మప్ప, లోకేష్, హనుమంతరాయుడు, రాజప్ప, రామప్ప, వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ పురవీధుల గుండా ర్యాలీ

- 11వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

కుందుర్పి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వడీ కార్యకర్తలు ఆయా వర్కర్లు సమక్షంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం న ఉంచి గ్రామ పుర వీధుల గుండా స్థానిక రామస్వామి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు సమస్యలను పరిష్కరించాలి, సమస్యలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రసభుత్వం వీడాలి అని సిఐటియు వర్లిల్లాలి అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక సమ్మె 11వ రోజుకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యల పరిష్కరిస్తామని వాగ్దానాలు ఇచ్చి కార్యచరణలో వాగ్దానాలను విస్మరించిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు 10వ రోజు నిరసనలు

బ్రహ్మసముద్రం డిశంబర్ 22 ప్రభాతవార్త,

అంగన్‌వాడీలు నిరసన తెలుపుతున్న దృశ్యం

మండలంలోని అంగన్ వాడీలు,హుల్పర్‌లు గత 10రోజులుగా సిఐటీయూ అధ్వర్యంలో తమ హక్కుల కోసం చేస్తున్న నిరవధిక సమ్మే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కార్యకర్తలు 10వ రోజు రోడ్డుపై నిలబడి నిరసనలు తెలిపారు.న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే మరింత నిరసనలు ఉధృతం చేస్తామని సమానపనికి సమానవేతనం 26 వేలు ఇవ్వాలని మినీ అంగన్‌వాడి కార్యకర్తలను మైన్ అంగన్‌వాడీలుగా చేయాలని ప్రభుత్వం మాపైవున్న పనిభారాన్ని తగ్గించాలని నినాదాలు చేశారు.

గృహ ప్రవేశం కార్యక్రమానికి హాజరైన మెట్టు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

మండలపరిధిలోని రాయంపల్లి గ్రామంలోని ఆంధ్రజ్యోతి విలేఖరి ఈరన్న, మాజీ ఎంపిటిసి రామాంజినేయులు గృహ ప్రవేశానికి శుక్రవారం ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా వారు మెట్టుకు పూలమాలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతంలో పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌని ఉపేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విప్ కాపు అండతో చెలరేగుతున్న వైసీపీ రౌడీలు.... మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

కాలవ శ్రీనివాసులు

ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అండతో రాయదుర్గం నియోజకవర్గంలో వైసీపీ రౌడీలు చెలరేగిపోతున్నారని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అతని ప్రధాన అనుచరుడు బోర్‌వెల్ నాగిరెడ్డి వేధింపులు భరించలేక స్వయాన ఎమ్మెల్యే వదిన మంజుల నడిరోడ్డుపై చెప్పుతో కొట్టడంతో వైసీపీ రౌడీల ఆగడాలు మరోసారి వెలుగుచూశాయన్నారు. అధికారమదంతో ఎమ్మెల్యే అండతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న నాగిరెడ్డి దుర్మార్గాలు అన్నీ ఇన్నీ కావన్నారు. కర్ణాటక నుంచి మద్యం తెచ్చి రాయదుర్గం యువత భవిష్యత్తును అతను నాశనం చేస్తున్నాడన్నారు. లెక్కలేనన్ని ప్రయివేటు పంచాయితీలు చేస్తూ, ప్రజల్లో భయాందోళలకు కారకుడవుతున్నాడన్నారు. అతని దురాగతాలు తెలిసిన ఏమిచేయలేనని నిస్సహాయ స్థితిలో పోలీసులున్నారన్నారు. ఈ నేపథ్యంలో తాజాబాధితురాలు మంజుల కుటుంబాన్ని సామాజిక మధ్యమాల్లో బూతులు తిడుతూ అగౌరవపరుస్తున్నాడని కాలవ పేర్కొన్నారు. రెండు రోజుల నుండి టికొట్ల వద్ద కూడా నీచస్థాయిలో వారిపై నిందలు మోపుతున్నట్లు తెలుస్తోందన్నారు. నాగిరెడ్డి పెట్టే హింస భరించలేక మంజుల శుక్రవారం తిరగబడిందన్నారు. తన, మన తారతమ్యం లేకుండా ఎమ్మెల్యే కాపు కక్ష తీర్చుకుంటున్నాడని, అందువల్లే ఇలాంటి అమానవీయ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని కాలవ అభిప్రాయపడ్డారు. పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బోర్‌వెల్ నాగిరెడ్డి లాంటి వైసీపీ ఉన్మాధులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన యువనేత కాపు ప్రవీణ్‌రెడ్డి....

కణేకల్లు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న యువనేత కాపు ప్రవీణ్‌రెడ్డి

పట్టణంలోని జగనన్న జన్మదిన వేడుకల్లో భాగంగా ఆర్‌వైఎస్ఎల్ సీజన్-3 రాయదుర్గం యూత్ స్పోర్స్‌లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రాయదుర్గం యువనేత కాపు ప్రవీణ్‌రెడ్డి టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు పరిచయం చేసుకొని, కాసేపు బ్యాటింగ్‌చేసి నిర్వహకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా కాపు ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను వెలిగి తీయాలనే ఉద్దేశంతో ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. గెలుపు ఓటములు క్రీడాకారులు సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కణేకల్లు మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి, సర్పంచ్ ఫణింద్ర, సచివాలయ కన్వీనర్ హనుమంతరావు, సాధాత్, రాయదుర్గం వైయస్ఆర్‌సిపి సోషల్ మీడియా కన్వీనర్ కావలి ఉదయ్‌కుమార్, కణేకల్లు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆర్య హంపి, కురుబ శివయ్య, నరాల ప్రతాప్‌రెడ్డి, లోకేష్ ఆచారి, రమేష్, లోకేష్‌రెడ్డి, మారంపల్లి బసవరాజుస్వామి, ఎర్రగుంట శీన, జయప్రకాష్, సురేష్‌కుమార్, అనిల్, ఎర్రిస్వామి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి

విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

బెలుగుప్ప, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతలో 9వ తరగతి విద్యార్థిని వై.ఈశ్వరి వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఉపాధ్యాయం బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. అనంతపురంలో నిర్వహించిన పోటీలలో వై.ఈశ్వరి రాష్ట్రస్థాయికి ఎంపికైందని, విజయవాడలో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

బెలుగుప్ప, డిసెంబర్ 22 ప్రభాతవార్త

శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ గణిత దినోత్సవానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి హరికృష్ణ, అవార్డు గ్రహీత శిరిపురం నాగరాజులు పాల్గొని శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థుల్లో గణితం ఇమిడి ఉందని, ప్రతి ఒక్క విద్యార్థి గణితంతో భయం లేకుండా నేర్చుకోవాలన్నారు. విద్యార్థులకు కూడిక, తీసివేత, గుణింతాలు, హెచ్చించుట వంటి వేషధారణలు వేయించి వచ్చిన వారికి కన్నుల పండుగగా ఉందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు శైలజా, సంధ్య, ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలను పెంచే వరకు సమ్మె ఆగదు

బెలుగుప్ప, డిసెంబర్ 22 ప్రభాతవార్త

బస్సుకు అడ్డంగా కూర్చున్న అంగన్‌వాడీ వర్కర్లు

మండల కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు వేతనాలు పెంచాలని లేకపోతే సమ్మెను ఆపమని ఉరవకొండకు వెళ్లే బస్సుకు అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ మండల అధ్యక్షురాలు సత్యవతి మాట్లాడుతూ.. ఇప్పటికైనా అంగన్‌వాడీ వర్కర్లను ముఖ్యమంత్రి చర్చలకు పిలిచి వేతనాలను పెంచాలని, అందరి సమక్షంలో ఆ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ క ఆర్యక్రమంలో మండలంలో పని చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

అన్నదాత ఔట్ రీచ్ దివాస్

గుమ్మఘట్ట, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మాట్లాడుతున్న బ్యాంకు సిబ్బంది

శుక్రవారం కెపి దొడ్డి గ్రామంలో అన్నదాత ఔట్ రీచ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ రాయదుర్గం బ్రాంచ్, ఆర్‌ఓబి ధర్మవరం రీజన్-4 నుంచి సిఎం క్రెడిట్, డిప్యూటీ మేనేజర్‌తోపాటు చీఫ్ మేనేజర్ మృత్యుంజయ, ఫీల్డ్ ఆఫీసర్ ఫణిరాజు హాజరయ్యారు. ముఖ్యంగా ఈ సిఎం క్రెడిట్ నాయుడు మాట్లాడుతూ.. స్టేట్ బ్యాంక్ వారు కొత్త పంట రుణాలు, ఇంతకు ముందు తీసుకున్న క్రాప్‌లోన్స్ నెన్యూవల్‌లోగా చేసుకున్నారు. ఇంకా అగ్రిముద్ర లోన్స్ కూడా కల్పిస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణతే ధ్యేయం

డి.హిరేహాళ్ డిసెంబరు 21 ప్రభాతవార్త

పదవ తరగతి మోడల్ ప్రశ్న పత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

పదవవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే ధ్యేయమని ఎంఈఓలు లక్ష్మన్న, షానోపర్‌బాష, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామాంజనమ్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనం ఆవరణలో యూటీఎఫ్ మండల శాఖ ప్రధానకార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎంఈఓలు, హెచ్ఎం, ఇతర ఉపాధ్యాయ బృందం పదవ తరగతి మోడల్ ప్రశ్న పత్రంను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన అపారమైన అనుభవం కలగిన ఉపాధ్యాయులచే తాయరు చేబడిన ఈ ప్రశ్న పత్రం పరీక్షల్లో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని వంద శాతం ఉత్తీర్ణత సాదించేందుకు విద్యార్థులకు బాగా ఉపయోగపడుతాయన్నారు. సి గ్రేడ్ విద్యార్థులు ఈ ప్రశ్న పత్రాలను బాగా చదవుకోగలితే ఉన్నత శ్రేణి మార్కులతో ఉత్తీర్ణులయ్యేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయిని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో యుటీఎఫ్ మండల శాఖ గౌరవాధ్యక్షులు హనుమంతప్ప, కోశాధికారి వన్నూరప్ప, ఉపాధ్యక్షులు రామచంద్రప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకోబరావు, నాగరాజు, లోకాభిరాముడు, నాగలింగయ్య, సునీత, జయశ్రీ, శాంతకుమారి, కేదారేశ్వరి పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

డి.హిరేహాళ్ డిసెంబరు 21 ప్రభాతవార్త

విద్యార్థులు తయారుచేసిన పరికరాలను పరిశీలిస్తున్న ఎంఈఓ లక్ష్మన్న

విద్యార్థులు విద్యార్థి దశనుండే ఇష్టడి చదువుకోవడం అలవరుచుకోవాలని మండల విద్యాశాఖాధికారి లక్ష్మన్న బామేధావి ఇంగ్లీష్ మాద్యమం విద్యార్థులకు సూచనలిచ్చారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం కల్యం గ్రామంలోని బాలమేధావి ఇంగ్లీష్ మాధ్యమ ఉన్నత పాఠశాలలో కర్స్‌పాండెంట్ వన్నూరుస్వామి ఎంఈఓ, సర్పంచి పుష్పావతి, ఉపాధ్యాబృందంతో కలసి శ్రీనివాస అయ్యంగార్ రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపే విషయాలను, బోదనను, సమాచారంను సులువుగా ఆకళింపు చేసుకుని కష్టపడే తత్వంను అలువరుచుకుంటై వద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు బాల-బాలికలన్న వ్యత్యాసం చూపకుండా విద్యావంతులను చేయాలని తమ పిల్లల చదువుల సామార్థ్యంను ఉపాధ్యాయులను విచారించి శ్రద్ధ చూపితే మంచి విద్యావంతులను తీర్చిదిద్దిన తల్లిదండ్రులవుతారని ఎంఈఓ సూచించారు. విద్యార్థులు తమకు అర్థంకాని అంశాలను, విషయ సూచికలను ఉపాధ్యాయలును అడిగి తెలుసుకుని చదువుల్లో తమ ఆలోచనలకు పదును పెట్టాలని వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విదంగా ఒకటికి రెండుసార్లు పాఠ్యాంశాలలోని విషయాలను క్షుణ్ణంగా తెలియపరిచి తిరిగి విద్యార్థులను వాటిపై ప్రశ్నించినప్పుడే ఆ విషయాలు విద్యార్థులకు గుర్తుండి పోతాయని ఆయన సలహాలిచ్చారు. ఆ పాఠశాల కర్స్‌పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు బోదిస్తున్న విదానం వారి నైపుణ్యతకు సంబందించిన అంశాలు తదితర వివరాలను సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఎంఈఓ విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి విద్యార్థులు గణిత శాస్త్రంకు సంబందించి తయారు చేసిన పరికరాలు(ప్రాజెక్ట్‌లను) తిలకించి విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు.

ప్రభుత్వ నిరంకుశత్వం తగదు

డి.హిరేహాళ్ డిసెంబరు 21 ప్రభాతవార్త

రాస్తారోకోలో మాట్లాడుతున్న యూనియన్ నాయకురాలు గోవిందమ్మ

రాష్ట్ర ప్రభుత్వంకు, ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కి నిరంకుశత్వం తగదని నిరసిస్తూ గంన్వాడీలు గళమెత్తారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సీఐటీయు నాయకులు ఎన్. లోకేష్, ఎం.మల్లికార్జున లతో కలసి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చూస్తూ రాస్తారోకో చేపట్టారు. ఈ నేపథ్యంలో రాయదుర్గం ప్రాజెక్టు డి.హిరేహాళ్ మండల సెక్టారు లీడర్ గోవిందమ్మ మాట్లాడుతూ తమ న్యామైన హీమీల అమలుకై అంగన్వాడీలు గత 11 రోజులుగా వివిధ పద్ధతుల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని మా డిమాండ్లు సాధనకై ఎన్ని రోజులైన ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు. నాడు ప్రతిపక్ష నాయకుడుగా సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబుబుకాదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో తమ ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని ప్రధాన రహదారులను నిర్భందించి రవాణా సౌకర్యంను స్థంబింప చేస్తామని ఆమె ప్రభుత్వానికి హెచ్చరికలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అనురాధ, రూప, లలిత, అంగన్వాడి కార్యర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష సిబ్బంది విధులు బహిష్కరణ

-మూడు రోజులుగా జిల్లా కేంద్రంలో నిరసన

-మూతబడ్డ మండల ఎంఆర్‌సి కార్యాలయం

లేపాక్షి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

లేపాక్షిలో మూతపడిన ఎంఆర్‌సి కార్యాలయం

సుదీర్ఘకాలంగా సమగ్ర శిక్షా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా జిల్లాల కేంద్రాల్లో సమగ్ర శిక్ష సిబ్బంది గత మూడు రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమ గ్ర శిక్ష సిబ్బంది మండల ఎంఆర్‌సి కార్యాలయాలతో పాటు కస్తూరిబా విద్యాలయ ఉన్నత పాఠశాలల్లో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లుగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న దాదాపు 25 వేల మంది గత మూడు రోజులుగా విధులను బహిష్కరించారు. ఇప్పటికే పలుమార్లు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించుకున్న ప్రయోజనం లేకపోవడంతో విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలను చేపట్టారు. మండల కేంద్రాల్లోని సమగ్ర శిక్ష సిబ్బంది, ప్రతి రోజు జిల్లా కేంద్రానికి వెళ్లి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానంగా తమకు ఉద్యోగంలో చేరినప్పటి నుండి జీతాలు సక్రమ పద్ధతిలో ఇవ్వడం లేదన్నారు. రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలను ఇవ్వడంతో కుటుంబపోషణ ఇబ్బందికరంగా మారిందని సమగ్ర శిక్ష సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, 1వతేదీన జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వున్న సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిది అరాచక పాలన

హిందూపురం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి

గడిచిన నాలుగున్నరేళ్ల రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగించిందని ఆ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని వాసవి ధర్మశాలరోడ్డులో గల విద్యుత్‌శాఖ కార్యాలయం ముందు బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విష్ణువర్ధన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలతో పాటు పన్నులు పెంచుకుంటూ సామాన్యులు, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. చెత్త పన్ను నుండి కరెంట్ బిల్లు వరకు అన్నింటిపైన అదనపు ధరల భారం మోపుతోందన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారాన్ని మోపకుండా పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్‌శాఖ ఇంజనీర్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, స్థానిక బిజెపి నాయకులు మినిస్ట్రీ ఆఫ్ సె ంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, చలపతి, బిజెవైఎం నాయకులు రవితేజరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవజాత శిశు వైద్యుల ఫోరం అధ్యక్షుడిగా కేశవులు

హిందూపురం , డిసెంబర్ 22 ప్రభాతవార్త

03ATP22_03ATP22.qxd 22-12-2023 PM 11:37 Page 1

సంక్షేమ పథకాల రథసారథి జగనన్నను మళ్లీ సిఎంగా చేసుకుందాం

వై ఏపి నీడ్స్ జగన్‌లో మండల కన్వీనర్ రాధమ్మ ధనుంజయ యాదవ్.

అనంతపురం రూరల్,డిసెంబర్22ప్రభాతవార్త:
రాష్ట్రంలో సంక్షేమ పథకాల రథసారథి అయిన జగనన్నను మళ్లీ ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసుకుందామని మండల కన్వీనర్లు రాధమ్మ ధనుంజయయాదవ్,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య పేర్కొ న్నారు. శుక్రవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ సచివా లయం2లోని నందమూరినగర్‌లో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సా ఆర్‌సిపి జెండా ను ఎగరవేసి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవి ష్కరిం చారు.ఈ సచివాలయం పరిధీలోని లబ్దిదారులకు మొత్తం రూ. 24 కోట్ల,14 లక్షల,77 వేల,315 సంక్షేమ పథకాల ద్వార పంపిణీ చేయ డం జరిగింది.అనంతరం వారు గ్రామంలో పర్యటించి ప్రజలకు వైఎస్సా ఆర్‌సిపి చేసిన,అందించిన పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఇచ్చిన హామీలను అములు చేసి విశ్వసనీయత ఏమిటో జగన్ మోహన్‌రెడ్డి చూపారన్నారు. కుల,మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు సచివాలయ,వలంటర్లీ వ్యవస్థల ద్వారా అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వా నిదేన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో మోసాలు మాత్ర మే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నా యన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుల మునిశంకరయ్య, ఎంపి టిసి సందీప్ యాదవ్,ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాలా అధ్యక్షులు రమణ, ఉప సర్పంచ్ ఇమ్మామ్‌బీ, వార్డుసభ్యులు, ఫర్జాన, రామస్వామి, గపూర్, ముస్తాక్, శీన, సుకుమార్, శ్రీదేవి,బాలు,శీన, మాజీ ఉపసర్ప ంచ్‌నాగరాజు, మాజీ వార్డు సభ్యులు నాగేంద్ర, నంద,రఫి, నాయకులు రంగ ంపేట రామ్మోహన్ యాదవ్, వలి, ఆదర్శనగర్ నాగరాజు, లాల్ సాబ్, వెంకటేష్, రమేష్,మల్లి కార్జున, రమేష్, గోపాల్,షేక్ష బాబు, ఖాదర్ బాషా, గృహసా రథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటర్లీ,పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నందమూరినగర్‌లో వైకాపా జెండా ఎగురవేస్తున్న నాయకులు

మహిళాలకుసంక్షేమ పథకాల పత్రం అందజేస్తున్న దృశ్యం

గాండ్ల కులస్తులు బిసిల్లో ఇప్పటికీ మైనార్టీలు గానే ఉన్నారు

- ఎన్నికల్లో పోటీ చేసే విధంగా రాజకీయంగా ఎదగాలి
- క్యాలెండర్ ఆవిష్కరణలో వక్తలు వెల్లడి

అనంతపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో
గాండ్ల సామాజిక వర్గీయులు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో పురోగతి సాధించాలని, ఐక్యతతో ముందుకు సాగాలని అనంతపురం అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సి.ర ఘునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక గుత్తిరో డ్‌లోని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఉమ్మడి అనంతపురంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2024 నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మానికి సి.రఘునాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమానికి సి.రఘునాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అదే విధంగా గాండ్ల కార్పోరే షన్‌రాష్ట్ర మాజీ డైరెక్టర్, మాజీ జడ్పిటిసి చంద్రచేడు విశాలాక్షి తోపాటు సంఘ జిల్లా నాయ కులు మాజీ అధ్యక్షులు సుభాష్‌చంద్రబోస్, అడ్ హక్ కమిటీ అధ్యక్షులు చింతకుంట రామయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గాండ్ల అభివృద్ధి, సంక్షేమ కార్పోరే షన్ డైరెక్టర్ చెన్నంపల్లి లక్ష్మినరసయ్య, అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి నాగరాజు, సింగనమల మం డలం మట్లగొంది సర్పంచు రమేష్, కుల నాయకుడు నార్పల పెరవలి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన గాండ్లకులస్తులు దేశ వ్యాప్తంగా ఉన్నా రని, ఉన్నత విద్య, ఉద్యోగ, రాజకీయంగా ఎదుగు తున్నారని, ఆయా రంగా ల్లో మరింత పురోగతిని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో అడహక్ కమిటీ సభ్యులు పార్నపల్లి రామాంజినేయులు, పుట్టపర్తి గంగాధర, జూనియర్ లెక్చరర్ పార్నపల్లి రవి, పసల శ్రీనివాసులు, ఏడిసిసి బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ గవ్వల లక్ష్మినా రాయణ, ఏపిఐఐసి రిటైర్డ్ అసిస్టెంట్ జోనల్ మేనేజర్ గాండ్ల చలపతి, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రఘునాథ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కామారుపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కేంద్ర పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.
కామారుపల్లి గ్రామ సర్పంచ్ మూలి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి, కార్యదర్శి హిదయతుల్లా.

అనంతపురం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:
కేంద్ర పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి కామా రుపల్లి గ్రామ సర్పంచ్ మూలి లక్ష్మికళ లోకినా థ్‌రెడ్డి ,పంచా యితీ కార్యదర్శి హిదయతుల్లా పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం కామారుపల్లి,చిన్నంపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం అధికారులు నిర్వ హించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి 15 పథకా లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం కేంద్ర ప్రభు త్వం ప్రవేశ పెట్టిన 15 పథకాలు వాటీ సార్థకత ప్రజలకు తెలియజే యడ మేన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడి కేంద్రంలో ప్రభుత్వం కల్పించే వాటీ గూర్చి,వేద్యం,వ్యవసాయంకు కల్పిస్తున్న సంక్షేమ గూర్చి ప్రజలకు తెలియ జేస్తూ ఈ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుకోవడం జరుగుతుం దన్నా రు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లికార్జునప్ప, చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ శివశంకర్,మండల స్థాయి అధికారులు డాక్టర్లు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు,వైద్య సిబ్బంది,ఆశావర్కర్లు, వలంటర్లీలు ,ప్రజలు, అధిక సంఖ్యలో మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

కట్టకిందపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కేంద్ర పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి

అనంతపురం రూరల్, డిసెంబర్ 22ప్రభాతవార్త:
కంద్ర పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి కట్ట కిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం ఆల మూరు, కట్టకిందపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం అధికారులు నిర్వహి ంచి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి 15 పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 15 పథకాలు వాటీ సార్థకత ప్రజలకు తెలియజేయడమేన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడి కేంద్రంలో ప్రభుత్వం కల్పించే వాటీ గూర్చి,వేద్యం,వ్యవసాయంకు కల్పిస్తున్న సంక్షేమ గూర్చి ప్రజలకు తెలియజేస్తూ ఈ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలు కోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లికార్జునప్ప,ఎంపిడిఓ వై.పుల్లయ్య,వంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి, మండల స్థాయి అధికారులు డాక్టర్లు,నాయకులు,సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది,ఆశావర్కర్లు,వలంటర్లీలు,ప్రజలు,అధిక సంఖ్యలో మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బోనగిరి వరప్రసాద్‌రెడ్డి.

మాదిగ శక్తి చాటుదాం

- ఆత్మీయ సమావేశంలో నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
వచ్చే ఎన్నికల్లో మాదిగల శక్తి చాటుదామని మాదిగల ఆత్మీయ సమావే శంలో నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మాది గల ఆత్మీయ సమావేశం అంబే ద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భ ంగా నాయకులు మాట్లా డుతూ.. మాదిగలంతా ఐక్యంగా ఉండాలని, త్వర లో భారీ ఎత్తున రాజకీయా లకు అతీతంగా సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా మాదిగల ఎదగాలని అందుకోసం అందరూ సమైక్యంగా ఉండాలన్నారు. సమావేశ అనంతరం 20 మందితో కూడిన కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కెపి నారాయ ణస్వామి, బంగి నాగ, రామకృష్ణ, శివశంకర్, చంద్రకుమార్, నారాయణ స్వామి, కుళ్లాయప్ప, రామాంజినేయులు, ఓబులేసు, నల్లప్ప, మనోహర్, పోతులయ్య, రిషి వర్ధన్, చిన్న ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

ఉమ్రాయాత్రకు వెళుతున్న వారిని సత్కరించిన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీకి చెందిన దాదాఖలందర్, ఆయన కుటుం బసభ్యులు శు క్రవారం ఉమ్రాయాత్రకు (మక్కయాత్ర) వెళుతున్న సందర్భంగా వారి ఆహ్వానం మేరకు వైసిపి నాయ కులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరా పురం ఫయాజ్‌బాష వారి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్రా యాత్ర కు వెళుతున్న వారిని ఫయాజ్‌బాష పూలమాలలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఉమ్రాయాత్రకు వెళుతున్న వారిని సత్కరిస్తున్న ఫయాజ్‌బాష

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ఆలయ కమిటీచైర్మన్ కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు మురళిస్వామి సుప్రభాతసేవ, శ్రీవారికి అభిషేకాలు, అమ్మవారికి అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వైకుంఠ ఏకాదశి కావడంతో పెద్దఎత్తున భక్తులు హాజరుకానుండడంతో ఆలయంలో భారీకేడ్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు భూమా హరి, తదితరులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో పాటు విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంక రించారు. హాజరైన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేయనున్నారు.

ఎస్సైగా ఎంపికైన అభ్యర్థిని అభినందించిన ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం, డిశంబర్ 22 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనికి చెందిన బైయగాళ్ళ రాజకుళ్ళాయప్ప ఎస్సైకి ఎంపికైన సందర్భంగా శుక్రవారం శింగన మల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అనంతపురం నగరంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఎస్సైగా ఎంపికైన బైయగాళ్ళ రాజకు ళ్ళాయప్పకి స్వీట్స్ తినిపించి అభినందించారు.వచ్చిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకోనుకొని మరింత స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరుతీసు కురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.శ్రీరాములు, బి.కు ళ్ళాయప్ప,అగ్రహారం మాజి సర్పంచు నారాయణ,బి.రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అం దజేస్తున్న రాజుకుళ్ళాయప్ప

మినర్వా పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
.స్థానిక మినర్వా పాఠశాలలో గణిత దినోత్స వ వేడుకలు ఘన ంగా నిర్వహించారు. ఈసం దర్భ ంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచానికి గొప్ప విజ్ఞానులను పరిచయం చేసిన ఘనత భార తదేశానికే దక్కుతుందని చెబుతూ, శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషా లను విద్యార్థులకు స్ఫూర్తిగా చెప్పారు. ఆర్యభట్ట, బ్రహ్మగుప్తా, భాస్కరా చార్య, శ్రీనివాస రామానుజన్, శకుంతలా దేవి, ఇలా వీరి గురించి కుప్పలుగా పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అమోఘమైన గణిత నమూనాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. వీటిలో ముఖ్యమై నవి.. రామానుజన్ జీవిత విశేషాలు చిత్రణ ప్రపబుల్టీ గేమ్స్ పైథాగర్ ధీరమ్ 2డి, 3డి పేప్స్ మెన్సు రేషన్, డేటా హ్యాండి ంగ్, వంటి ఎన్నో నమూ నాలను ప్రదర్శించి వాటిని తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు విశదీకరించి చెప్పారు. మొత్తానికి గణితం అంటే భయం తొలగి జిజ్ఞాస ఏర్పడేలా శాంతంగా ఈ కార్యక్రమం సాగింది.

గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

డిఇఓ సాయిరాంని పరామర్శించి అభినందనలు తెలిపిన ఎపి జిఇ గోవిందనాయక్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
ఇన్‌చార్జ్ డిఇఓగా పని చేస్తూ అనారోగ్యం కారణంగా గత కొంత కాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుని డిశ్చార్జ్ అయి అనంతపురంలోని వారి ఇంటికి వచ్చిన డిఇఓ సాయిరాంని అనంతపురం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్‌హెచ్.గోవిందనాయక్, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌టిఎఫ్ నేత కె.ఓబుళపతి అనంతపురం జిల్లా గిరిజన టీచర్స్ అసోషియేషన్ జిల్లాప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్‌లు డిఇఓ సాయిరాంని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

డిఇఓ సాయిరాంకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎపి జిఇ గోవిందనాయక్

జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో సపోస్ క్రిస్మస్ వేడుకలు

- పెద్దసంఖ్యలో హాజరైన క్రైస్తవులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసం ఎదురుగా వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం రాత్రి జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో సపోస్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేలాది మంది క్రైస్తవులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకలకు హాజరైన క్రైస్తవులకు జె.సి ప్రభాకర్‌రెడ్డి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. హాజరైన వారికి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి, టిడిపి కౌన్సిలర్లు విజయ్‌కుమార్, మల్లికార్జున, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంగన్‌వాడీ ఉద్యోగుల జలదీక్ష

శింగనమల, డిసెంబర్ 22 ప్రభాతవార్త
తమ సమస్యలను పరిష్కరిం చాలని గత కొన్ని రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న అంగన్ వాడీ ఉద్యోగులు, హెల్పర్లు ప్రభు త్వ వైఖరికి నిరసనగా శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీరంగరా యల చెరువులో జలదీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, తమ డిమాండ్లను ఆమోదించాలని వారు పేర్కొన్నానరు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు రత్నమ్మ, మండల అధ్యక్షురాలు భారతి, అంగన్‌వాడీ ఉద్యోగులు ప్రమీళ, నాగరత్నమ్మ, రామాంజినమ్మ, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లు పాల్గొన్నారు.

చెరువులో జలదీక్ష చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

భూసార పరీక్షపై రైతుకలు అవగాహన

శింగనమల, డిసెంబర్ 22 ప్రభాతవార్త
మండల పరిధిలోని ఈస్ట్ నర్సాపురం గ్రామంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవ సాయ సాగులో భూసార పరీక్ష అనేది రైతుకలు ఎంతో ఉపయో గకరమని బద్వేల్ ఎస్‌బివిఆర్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు తెలిపారు. మూడు మాసాల శిక్షణలో భాగంగా రైతులతోపాటు వ్యవసాయ సాగులో విద్యార్థులు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి భూసార పరీక్షపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతుకలు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

వశిష్ఠ పాఠశాలలో మినీ క్రిస్మస్ వేడుకలు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వశిష్ఠ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ తాత, క్రిస్మస్ ట్రీ, శాంటా క్లాజ్ బొమ్మల వేషదారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ... యేసుక్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటారన్నారు. యేసుక్రీస్తు ప్రభోదించిన విధంగా దయ, జాలి, కరుణ, సహనం కలిగి ఉండాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామాజన్ జయంతిని పురస్కరించుకుని గణిత శాస్త్రంలో అయన చేసిన కృషిని గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్, గణితశాస్త్ర అధ్యాపకులు మోహన్‌రెడ్డి, గంగాధర్, రుక్సానా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేషదారణల్లో చిన్నారులు

.ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధి చెప్పాలి - ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి

కదిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త
రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలోనడిపిస్తున్న ముఖ్యమంత్రిపై ప్రతిపక్షాలు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఎమ్మె ల్యే డా.పివి.సిద్దారెడ్డి ఆరోపించారు. శుక్రవారం రూరకల్ మండల పరిధిలోని ఎర్రదొడ్డి తాండాలో 70 లక్షలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత ప్రతి పల్లెకు రోడ్డు సౌకర్యం కల్పిస్తు న్నామ న్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మించా మన్నారు. అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ముఖ్య మంత్రిపై బురద జల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమాన ఇన వైకాపా నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిశేష వాహనంపై శ్రీమణికంఠుడు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై కొలువుదీరిన శ్రీధర్మశాస్త అయ్య ప్పస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు శుక్రవారం శ్రీమణికంఠుడు ఆదిశేషు(నాగసర్పం) వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం అయ్యప్పమాలదారులు, భక్తులు మణికంఠస్వామిని ఆదిశేష వాహనంపై ఆశీనులు గావించారు. అనంతరం వడ్డివారిపల్లి, యం కొత్తపల్లి, ఓడీచెరువులోని వీదులలో ఊరేగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.
ఓంశక్తి అమ్మవారి ఆలయానికి భూమిపూజు : బెంగళూరుకు చెందిన పద్మావతి ఓంశక్తి, తిరుమల ఓంశక్తి గురుమాతల సహకారాలతో పురోహితులు పంచరత్న సురేశ్‌శర్మ ఓంశక్తి అమ్మవారి ఉపాలయ నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు, ఈశ్వరీమాత ఆలయ పూజారి రమణప్ప, ఆలయ సేవకులు సీసి టివి శంకర్, మంజునాథ్, ఉత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదిశేష వాహనంపై అయ్యప్పస్వామి

అంగన్‌వాడీవర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సంఘీభావం తెలిపిన జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
అంగన్‌వాడీవర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మి త్‌రెడ్డి డిమాండ్ చేశారు. తమ డిమా ండ్లు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని అంగన్ ¬డీవర్కర్లు చేపట్టిన నిరసన కార్యక్రమం శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భంగా జె.సి అశ్మిత్‌రెడ్డి నిరసన కార్యక్రమం వద్దకు వచ్చి వారికి సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో అంగన్‌వాడ ి వర్కర్లకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలన్నారు. అంగన్‌వా డీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీకార్యకర్తలతో మాట్లాడుతున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

వృద్ధులకు దుస్తులు పంపిణీ

అనంతపురం, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి
దయల్-100 సిఐ దేవానంద్ క్రిస్మస్ వేడుకలను వృదాశ్రమం లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు,.

వృద్ధాశ్రమంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న సిఐ

మోక్షిత్ పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త
.స్థానిక విన్సెంట్ ఫెర్రర్ నగర్‌లోని శ్రీషిర్డి సాయి మోక్షిత్ పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు అట్ట హాసంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో భాగంగా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబం ధించిన ఎన్నో నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. కొంత మంది విద్యార్థినీ విద్యార్థులు గణిత అనుభ వజ్ఞుడైన రామానుజన్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశా లీ కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై.లక్ష్మి సుబ్బారెడ

04ATP22_04ATP22.qxd 22-12-2023 PM 11:03 Page 1

ఫిజియోథెరఫితో ఉపాది అవకాశాలు అధికం

పోస్టర్లు విడుదలచేస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఫిజియోథెరఫిలో ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయని యువత వాటిపట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. వివిఐ ఎంఎస్ ఫిజియోథెరఫి కళాశాల ఆధ్వర్య ంలో రూపొందించిన పోస్టర్‌ను జడ్పి కార్యాలయంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ కావాలనుకున్న కాలేనివారు నిరాశ చెందకుండా ఫిజియోథెరఫి లాంటి పారా మెడికల్ కోర్సుల ద్వారా డాక్టర్ కలను సాకారం చేసుకోవచ్చన్నారు. జిల్లా పరిధిలోని విద్యార్థులకు వివిఐఎంఎస్ కళాశాల ద్వారా అలాంటి అవకాశాన్ని కల్పిస్తుండడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆ కళాశాల ప్రతి నిధులతోపాటు వైసీపీ నాయకుడు కృష్ణం రఘు తదితరులు పాల్గొన్నారు.

భూములుకోల్పోతున్న రైతుల వివరాలు సేకరించి పరిహారం అందజేయండి
- జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:

వివిధ జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చాలా బాగా పనిచేశారని, అలాగే ఆయా జాతీయ రహదారుల నిర్మాణం కొరకు భూములు కోల్పోతున్న రైతులకు వివరాలను సేకరించి వారికి నష్టపరిహారం సత్వరం అందేలా చూడాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని కోర్టు హాలు నందు జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వే లైన్‌ల కొరకు భూ సేకరణపై పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్‌తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రైవేటు భూముల రైతులు కూడా బాగా సహకరించారని, జిల్లా అభివృద్ధిలో జాతీయ రహదారులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అధికారులు కృషిని ప్రశంసించడంతో పాటు రైతులకు ఎలాంటి ఆలస్యం జరగకుండా నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్‌డిఓ వంశీకృష్ణారెడ్డి, ధర్మవరం ఆర్‌డిఓ రమేష్ రెడ్డి, నేషనల్ మైవే ఇఇ మధుసూధన్ రావు, డిఇలు గిడ్డయ్య, భూసేకరణ విభాగం సూరిటెండెంట్ ఆనంద్, బాషా తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ వద్ద మూడవ రోజు సమ్మె - కళ్లకు నల్ల రిబ్బనులు కట్టుకొని నిరసన

నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

సమక్ష శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎస్ఏ జెఎసి జిల్లా చైర్మన్ కె.విజయ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ వద్ద మూడవ రోజు సమ్మె నిర్వహించారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలియజేశారు. వీరికి మద్దతుగా మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మనోహర్, సిఆర్‌పి నాయకులు అంజన్‌రాజు,మహేష్, దేవి, రామాంజినేయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ శంకర్‌రెడ్డి, నవీన్, విష్ణు, మండల్ లెవెల్ అకౌంటెంట్ శేషు, శ్రీదేవి, మెసెంజర్ కుంటప్ప, లింగరాజు, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు విజయ్‌భాస్కర్, సునీత, పిటిఐలు రాజేష్, విజయ్‌కుమార్, డిపిఓ సిబ్బబంది లావణ్య, మణి ఐఈఆర్‌టిలు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆలయ చైర్మన్, అధికారులు

కదిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (నేడు) శనివారం ఉదయం 3:30 గంటలకు నిర్వహించు వైకుంఠ ఏకాదశి ఉత్సవాల ఏర్పాట్లను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్దారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు నరసింహస్వామి ఉత్తర గోపర దర్శనం చేసుకుంటారు కాబట్టి భక్తులకు ఎటువటి ఆటంకాలు కలగకుండా ఏర్పాట్లను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుచర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పోలీస్ యంత్రాంగం అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, కార్యనిర్వహణాధికారి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు, పోలీస్ యంత్రాంగం, వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామానుజన్ జయంతోత్సవమే జాతీయ గణిత దినోత్సవం

.విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న పాఠశాల సంతోష్‌రెడ్డి, రమణారెడ్డి

పామిడి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంత్సోవాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సిఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతోత్సవాన్ని పురష్కరిం చుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ గణిత దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంతోష్‌రెడ్డి, రమణారెడ్డి మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావుల్లో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ఒకరని తెలిపారు. 1962లో భారత ప్రభుత్వం స్మారక తపాళా బిల్లను విడుదల చేయటమే కాకుండా శ్రీనివాస రామానుజన్ 125వ జయ ంతి సందర్భంగా అప్పటి భారత ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారని గుర్తు చేశారు. జాతీయ గణిత దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ శ్రీనివాస రామానుజన్‌ను అదర్శంగా తీసుకుని విద్యార్థులంతా ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు వివిద రకాలైన గణిత భావాలను చార్టుల రూపంలో ప్రదర్శిస్తూ వాటి గురించి వివరించటం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం సంతో ష్‌రెడ్డి, రమణారెడ్డిలు విద్యార్థినీ విద్యార్థుల మద్య కేక్‌న్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం బెంగుళూరును జయప్రదం చేయండి
- ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి

మాట్లాడుతున్న వైసీపీ ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రమోటింగ్‌లో భాగంగా ఆడుదాం బెంగుళూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. వైఎస్ ఆర్ ఐటి వింగ్ ఆధ్వర్యంలో బెంగుళూరు కేంద్రంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డిప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో బెంగుళూరులో ఉంటున్న ఆంధ్రయువతను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకుని కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అభిమానులు, భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. సమావేశంలో ఐటి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రతాప్, నాయకులు మురళీధర్‌రెడ్డి, సుబ్బురాయల్, శ్యామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 6న బుక్కరాయసముద్రంలో గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ పర్యటన
- అన్ని ఏర్పాట్లు సకాలంలో చేపట్టాలి -జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అనంతపురం జిల్లాలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి జనవరి 6వతేదీన రానున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్ గ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్ర వారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ పర ్యటన నేపథ్యంలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 6వతేదీన బుక్కరాయసముద్రంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గవర్నర్ పాల్గొననున్నారన్నారు. బుక్కరాయ సముద్ర ంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం కోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ప్రభాకర్‌రావు, తహశీల్దార్ హరికుమార్, ఎంపిడిఒ తేజోష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో.. ఆధునిక స్టడీ హాల్

ఆధునిక స్టడీ హాల్‌ను ప్రారంభిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ తదితరులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం అధ్యక్ష కార్యదర్శిల వారి అధ్య క్షతన జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని ఆధునిక స్టడీ హాల్ విభాగంలో శుక్రవా రం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మచే ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ఉమా చైర్మన్ తర్వాత జిల్లాలోని గ్రంథాలయాలు కట్టించడం, ఆధునికరించడం అలాగే పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు తెప్పించి విద్యార్థులకు కావాల్సిన మెటీరియల్స్ అందుబాటులో ఉంచడం చేశారన్నారు. దీంతోపాటు గ్రంథాలయ అభివృద్ధికి చైర్మన్‌గా ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.ఉమా మోహ న్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ, మాజీ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, ఎల్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి, వి.సుబ్బరత్నమ్మ, ఉప గ్రంథాలయ అధికారి, గ్రంథ పాలకులు, కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు, నాయకులు పాల్గొన్నారు.

భూమిపూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భూమిపూజా కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

తనకల్లు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీకటిమానిపల్లిలో శ్రీసీతారామ స్వామి దేవస్థానం నిర్మాణ భూమి పూజా కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆలయ నిర్మాణానికి రూ. లక్ష రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెలే ్య సిద్దారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంత మెడికల్ పీజీ విద్యార్థుల ప్రతిభ
జాతీయ స్థాయిలో పోస్టల్ పోటీల్లో ప్రథమ బహుమతి
అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు

పిజీ విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్లు

బహుమతులు గెలుచుకున్న పీజీ విద్యార్థులు

అనంతపురం, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి

జాయతీ సదస్సు -2023లో అనంతపురం పిజి వైద్య విద్యార్థులు జాతీయ స్థాయిలో పోస్టల్ పోటీలలో ప్రథ మ బహుమతి పొందారు. పెద్దిరె డ్డి విఘ్నేశ్వర్‌రెడ్డి పోస్టల్ పోటీల లో ప్రథమ బహుమతి, పేపర్ ప్రెజెంటేషన్‌లో డాక్టరు షేక్ ఇంజమామ్ ద్వితీయ బహుమతి, ఫ్రీ పేపర్ ప్రెజెంటేషన్‌లో డాక్టరు మణికంఠకు ద్వితీయ బహుమతి వచ్చింది. దీంతో ప్రిన్సిపాల్ మాణిక్యరావు, సూపరింటెండెంట్ కె.ఎస్.ఎస్. వెంకటేశ్వరరావు, హెచ్‌వోడి రామస్వామినాయక్, డాక్టరు శాంతిరెడ్డి, శ్రీధర్‌రావు, శ్యామ్‌ప్రసాద్, మనోజ్‌లు ఇతర వైద్యులు అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటివి మరెన్నో సాధించాలని కోరారు.

జాతీయ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎంపిక

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

నూతన కార్యవర్గ దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబర్ 22,ప్రభాతవార్త: అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అనంతపురం జిల్లా నూతన కార్యవర్గం నీయమిక ఉత్తర్వులను అందజేయడం జరిగింది.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జిల్లా ఉపాధ్యక్షులు కోరి నాగరాజు (రాయదుర్గం),వడ్ల అంజనేయులు(ఉరవకొండ),జిల్లా ప్రధాన కార్యదర్శులుగా షేక్ ఇమామ్ వలీ(అనంతపురం),సోనీ శీనా (ఉరవకొండ),బోయ ఓబులేషు(ఉరవకోండ),బేస్త రామాంజనేయులు (అనంతపురం) వారికి నియామక ఉత్తర్వులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ నీయామకం పట్ల సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు.వర్కింగ్ ప్రసిడెంట్ జంగా గౌతమ్,మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్,రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సాకే శంకర్,డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపు గాజుల వాసు,కడియాల పక్రధ్దిన్ లకు ప్రత్యేకంగా ధన్యవాధములు తెలుపుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకు వచ్చేలా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తామని చేప్పారు.ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర నాయకులు అబ్బాస్, నజీర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు పైజుల్లా, జిల్లా మహిళానాయకురాలు కవిత, జిల్లా ఓబీసి అధ్యక్షులు రామ్‌చరణ్ యాదవ్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు హనిగి శర్మాస్ వలీ, ఎన్‌యుఎస్ఐ జిల్లా అధ్యక్షులు వై.ఓబులేసు,నగర అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి,రాజీవ్ కాలనీ ప్రసాద్ రెడ్డి,హాజీ బషీర్ అహ్మద్, బాబా పక్రధ్దిన్, ఇస్మాయిల్ మహా బూబ్ బాషా బషీర్,జాకీర్ హుసేన్, షేక్ నిజామ్, అమానుల్లా,చాద్ తదితరులు పాల్గొన్నారు.

టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో కార్మికుల చైతన్య బస్సు యాత్ర
- రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టిఎన్‌టియుసి నేతలు

మాట్లాడుతున్న బ్యాళ్ల నాగేంద్ర

శింగనమల, డిసెంబర్ 22 ప్రభాతవార్త

టిఎన్‌టియు విభాగం ఆధ్వర్యంలో కార్మికుల చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర, సత్యసాయి జిల్లా అధ్యక్షులు టి.నాగ భూ షణం తెలిపారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగి రిలో శుక్రవారం జరిగిన టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, రాష్ట్ర అధ్యక్షులు గొట్టి ముక్కల రఘురామరాజు, జోనల్ 5 కోఆర్డినేటర్ అశోక్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గం మొత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024లో తెలుగుదేశం పార్టీని అధికారం లోకి తేవడానికి ముఖ్యంగా కార్మికుల సమస్యలను తెలుసుకోవడానికి టీఎన్ టియుసి ఆధ్వర్యంలో కార్మిక చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తీర్మాణించారు. దీని ద్వారా అసంఘటిత కార్మికులకు భరోసా కల్పిస్తూ వారిని చైతన్య పరుస్తూ రానున్న ప్రభుత్వంలో వారికి ఎటువంటి భద్రత కల్పించాలి, అనే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల టిడిపి పార్టీ అధ్యక్షులను కలు పుకుని ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను కలుపుకుని, కార్మికులను ఐక్యం చేసుకుంటూ యాత్ర విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినట్లు తెలిపారు.

మాంటిస్సోరిలీ మ్యాథ్స్ ఒడిసి
- ఎ జర్నీ ఫ్రమ్ అబకస్ టు ఆల్‌గరిథమ్స్

ప్రదర్శనలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

.స్థానిక సంగమేష్ నగర్, గుత్తిరోడ్‌లోని మాంటిస్సోరి పాఠశాలల్లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మ్యాథ్స్ ఒడిసి అనే ప్రదర్శన ఏర్పాటు చేశారు. మనదైనందిన జీవితంలోగణిత శాస్త్రము యొక్క ప్రధాన భూమికను పలు నమూనాల ద్వారా ప్రదర్శించారు. గణిత శాస్త్రం పుట్టు పూర్వోత్తరాల నుంచి అధునాతన కోడింగ్ విధానం వరకు ఏ విధంగా అభి వృద్ధి చెందిందో విద్యార్థులు చక్కగా వివరించారు. అంతేకాకుండా విద్యా ర్థుల చే ప్రదర్శించబడిన టేబుల్ టెల్లింగ్ రోబోట్, జ్యామితీయ రూపాలతో రూపొందించిన నగరం, ఎటిఎం పరికరాలు, త్రికోణమితి సిద్దాంతాలు, వాటి, అనువర్దనాలు, పైథాగరస్, అపలోనియస్, యూక్లిడియన్ సిద్దాంతాలు, వాటి రుజువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాలల కరస్పాం డెంట్ సి.సూర్య నారాయణరెడ్డి, ప్రదర్శనను తిలకించి, విద్యార్థులతో గణిత శాస్త్రాన్ని గూర్చి ముచ్చటించారు. గణిత శాస్త్రంపై వారికి గల ఆసక్తిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాలల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం

జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల డైరెక్టర్లు సి.కరు ణాకర్‌బాబు ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావా ణ్య రామ్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరికీ జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు ప్రశ్నావినోదం పోటీని నిర్వహి ంచారు. పోటీలలో విద్యార్థులు తమ మేధా శక్తిని కనబరిచారు. అలాగే విద్యార్థులందరూ చక్కగా చేసుకు రావడం జరిగింది. విద్యార్థులు చేసిన నమూ నాలను చక్కగా వివరించారు. ప్రాబబులిటీ, అప్లికేషన్ ఆఫ్ ట్రిగనోమెట్రీ పిల్లలు చేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని తిలకించి తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది. అలాగే గెలుపొందిన విద్యార్థులు పత కాలను అందజేసి, బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వయంగా పాఠశాలల డైరెక్టర్లు న్యాయాధి కారులుగా వ్యవహరించి నందుకు, విద్యార్థులను ఉత్తేజ పరిచినందుకు తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ చైతన్య పాఠశాలలో గణిత దినోత్సవ వే డుకలు

శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశా లలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివా స రామానుజన్ జన్మదినాన్ని పురస్క రించుకుని గణిత దినోత్సవ వేడుకలను ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారభించారు. సుబ్బారెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ .. శ్రీనివాస రామానుజన్ 1887 డిసె ంబర్ 22న తమిళనాడులోని ఈ రోడ్ లో జన్మించారు. 12 ఏళ్ల వయస్సులో గణితంలో అసాధారణ తెలివి తేటలు ప్రదర్శించేవాడు గణిత ఉపాధ్యాయునిగా ఉన్న శ్రీనివాస రామాను జాచారి గణిత సమస్యలను కఠినమైన వాటిని సులువగా తనదైన రీతిలో పరిష్కరి ంచేవాడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, డీన్లు, అప్పలనాయుడు, సిరాజుద్దీన్ మహేష్, కోఆర్డినేటర్ శ్రీని వాసరావు, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్ చార్జ్‌లు నీరజ భారతి, తేజశ్విని ఏఓ గోపాల్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం అన్నారు.

సిమెంట్ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మండల కన్వీనర్‌బైరెడ్డి రామచంద్రారెడ్డి

భూమి పూజ చేస్తున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివరాంపేటలో నూతన సిసిరోడ్ నిర్మాణానికి బైరెడ్డి రామచంద్రారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంపిపి నారాయణరెడ్డి సహకారంతో శివరాంపేటలో నూతన సిసి రోడుకు నాలుగు లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచు నాగం ఆధ్వర్యంలో బైరెడ్డి రామచంద్రారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పల్లెల రూపురేఖలు మారు స్తున్నారని ఎన్నోవేల కోట్లు రోడ్లకు అభివృద్ధి పనులకు ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి మంజునాథ్‌రెడ్డి బోయ నరేష్, కొర్రకోడు వెంకటరామిరెడ్డి, రామన్న, శంకరయ్య, కిష్టప్ప, గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏపి ఎస్సై ఫలితాల్లో అర్హత సాధించిన బాలగొండ హరిత